ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్మార్ట్ ఎడిషన్
EVENING 6 PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 185 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 2 + https:www.prajarepublic.com + వెల - 1/-
ఆదివారం 09 ఫిబ్రవరి 2025
RNI No: APTEL/2023/87888
Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole

దిల్లీ సీఎం ప్రమాణస్వీకారం అప్పుడే..!

దేశ రాజధాని అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతుంది.

దిల్లీ, ఫిబ్రవరి 9, (రిపబ్లిక్ న్యూస్): దేశ రాజధాని దిల్లీ శాసనసభ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ పార్టీ ముఖ్యమంత్రిగా ఎవరిని ఎంపిక చేస్తుందా, ప్రమాణస్వీకారం ఎప్పుడు ఉంటుందా అనే అంశాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలోనే సీఎం అభ్యర్థి ఎంపికపై ఆ పార్టీ నాయకులతో చర్చలు జరిపేందుకు సిద్ధమైనట్లు అధికార వర్గాలు తెలిపాయి.

సీఎం అభ్యర్థిని ప్రకటించకుండానే ఎన్నికల బరిలో దిగిన కమలం పార్టీ 48 స్థానాల్లో విజయం సాధించింది. ప్రభుత్వ ఏర్పాటుపై చర్చించేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్షా, భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డాతో సహా పలువురు కీలక నేతలు ఎన్నికైన ఎంపీలతో ఆదివారం భేటీ కానునట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. శనివారం ఫలితాలు వెలువడిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీతో దీనిపై చర్చలు జరిపినట్లు పలు ఆంగ్ల మీడియా సంస్థలు వెల్లడిస్తున్నాయి. దిల్లీ సీఎం రేసులో మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేశ్ వర్మ పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. ఆ తర్వాత భాజపా మాజీ అధ్యక్షులైన విజేందర్ గుప్తా, సతీశ్ ఉపాధ్యాయ్, దిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్దేవ, జాతీయ కార్యదర్శి దుష్యంత్ గౌతమ్తో పాటు భాజపా ఎంపీ బన్సూరీ స్వరాజ్ పేర్లు ముఖ్యమంత్రి రేసులో ఉన్నాయి. పార్టీ దివంగత నేత సుష్మా స్వరాజ్ కుమార్తె బన్సూరీ గతేడాదే ప్రత్యక్ష రాజకీయాల్లోకి అరంగేట్రం చేశారు. ఆ ఎన్నికల్లో న్యూదిల్లీ లోక్సభ నియోజకవర్గం నుంచి గెలిచి పార్లమెంట్లో అడుగుపెట్టారు. అయితే, పార్టీ అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకుంటుందో చూడాల్సి ఉంది. మరోవైపు.. ప్రధాని మోదీ ఈ నెల 10 నుంచి ఫ్రాన్స్, అమెరికా పర్యటనలకు వెళ్లనున్న సంగతి తెలిసిందే. అవి ముగించుకొని తిరిగి వచ్చాకనే ప్రమాణ స్వీకారం ఉంటుందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకుగాను 48 చోట్ల భాజపా అభ్యర్థులు విజయం సాధించారు. ఆప్ పార్టీ కన్వీనర్ కేజ్రీవాల్ సహా అగ్రనేతలు మనీశ్ సిసోదియా, సత్యేందర్ జైన్ ఓటమి పాలయ్యారు. ముఖ్యమంత్రి అతిశీ మాత్రం కాల్కాజీ నియోజకవర్గం నుంచి గెలుపొందారు.

ఎక్కడ ఎన్నికలు జరిగినా.. కాషాయజెండా రెపరెపలు:పురందేశ్వరి

దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం పై ఆ పార్టీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి స్పందించారు.

విశాఖ, ఫిబ్రవరి 9, (రిపబ్లిక్ న్యూస్): దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘన విజయంపై ఆ పార్టీ ఏపీ అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి స్పందించారు. దేశవ్యాప్తంగా ఎక్కడ ఎన్నికలు జరిగినా కాషాయజెండా రెపరెపలాడుతోందని సంతోషం వ్యక్తం చేశారు. విశాఖలో ఆమె మీడియాతో మాట్లాడారు. "27 ఏళ్ల తర్వాత దిల్లీలో అధికారంలోకి వచ్చాం. కార్యకర్తల కృషి వల్లే ఈ విజయం సాధ్యమైంది. ఏపీలో గత ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని నిర్లక్ష్యం చేసింది. అప్పుడు అభివృద్ధి అనే పదానికి తావులేకుండా పోయింది. దోచుకోవడంపైనే వైకాపా నేతలు దృష్టి సారించారు" అని పురందరేశ్వరి విమర్శించారు.

సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలి: కేటీఆర్

భారాసకు చెందిన బీసీ ముఖ్యనేతలతో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలంగాణ భవన్లో సమావేశమయ్యారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 9, (రిపబ్లిక్ న్యూస్): భారాసకు చెందిన బీసీ ముఖ్యనేతలతో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలంగాణ భవన్లో సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై సీనియర్ నేతలతో చర్చించారు. బీసీ కులగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు సాధన తదితర అంశాలపై సమీక్ష జరిపారు. బీసీ సంబంధిత అంశాలపై కార్యాచరణను భారాస పార్టీ త్వరలోనే ప్రకటిస్తుందని కేటీఆర్ ఈ సందర్భంగా తెలిపారు. 66 కులగణనలో ఐదున్నర శాతం జనాభాను తగ్గించారు. దాదాపు 22 లక్షల మంది ఉన్న వారిని లేనట్లు చిత్రీకరించారు. జనాభాను తగ్గించడంపై సీఎం రేవంత్రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలి. కులగణన పూర్తిగా తప్పుల తడక. కులగణన చిత్తుకాగితంతో సమానమని కాంగ్రెస్ ఎమ్మెల్సీ తగులబెట్టారు. బీసీలకు అన్యాయం చేసి తప్పించుకునే ప్రయత్నం చేయవద్దు. రిజర్వేషన్లు 42 శాతమని బీసీ డిక్లరేషన్లో చెప్పిన విధంగా మాట నిలబెట్టుకోవాలి. బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో చట్టబద్ధత కల్పిస్తారని భావించాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు పెట్టాలి. గతంలో బీసీలకు 50శాతానికి పైగా రిజర్వేషన్లు ఇచ్చాం. అసెంబ్లీ, ఎంపీ, స్థానిక ఎన్నికల్లో అత్యధిక సీట్లు కేటాయించాం" అని కేటీఆర్ అన్నారు. రీసర్వే చేసి సరైన లెక్కలు తేల్చాలని డిమాండ్ చేశారు. రీసర్వే విషయంలో భారాస కూడా చొరవ తీసుకుంటుందన్నారు.

'ఆయన వద్ద చేతల్లేవ్'.. కేజ్రీవాల్ పై హరియాణా సీఎం విమర్శలు

ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ పై హరియాణా సీఎం నయాబ్ సింగ్ సైనీ విమర్శల జాణాలు ఎక్కుపెట్టారు.

దిల్లీ, ఫిబ్రవరి 9, (రిపబ్లిక్ న్యూస్): దేశ రాజధాని దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి పరాజయం పాలైన ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజీవాల్ పై హరియాణా సీఎం నయాబ్ సింగ్ సైనీ తీవ్ర విమర్శలు చేశారు. కేజీవాల్ తన వైఫల్యాలకు ఇతరులను బాధ్యులను చేస్తుంటారని ఆరోపించారు.

తాజాగా విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని దిల్లీ ప్రజలు కోరుకున్నారు. తమ అభివృద్ధి కోసం 27 ఏళ్ల తర్వాత కాషాయా పార్టీకి పట్టం కట్టారు. ఢిల్లీ చరిత్రలోనే ఇదో చారిత్రాత్మక తీర్పు. కేజీవాల్ పార్టీ తప్పుడు వాగ్దానాలతో ఇన్నాళ్లు ప్రభుత్వాన్ని నడిపించింది. యమునా నదిని శుభ్రం చేస్తామన్న మాట నిలబెట్టుకోలేదు. స్వచ్ఛమైన నీటిని అందించలేకపోయారు. ప్రజల అభివృద్ధి కోసం మోదీ సర్కార్ తీసుకొచ్చిన పథకాలను అమలు చేయకుండా అడ్డుకున్నారు" అంటూ కేజీవాల్ను దుయ్యబట్టారు. "మాటలే కానీ కేజీవాల్ దగ్గర చేతలు లేవు. తన వైఫల్యాలకు ఇతరులను బాధ్యుల్ని చేస్తుంటారు. 2025 నాటికి యమునా నదిని శుభ్రం చేయలేకపోతే.. ఓట్లు అడగనంటూ ఆయన గతంలో చెప్పారు. ఇప్పుడు చేసేది లేక హరియాణా ప్రభుత్వంపై నిందలు మోపారు. విషం కలిపారంటూ ఆరోపణలు చేశారు. ఆయన మోసాన్ని ప్రజలు అర్థం చేసుకుని భాజపాకు అవకాశం కల్పించారు" అని సైనీ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. న్యూదిల్లీ అసెంబ్లీ స్థానంలో పోటీ చేసిన కేజీవాల్.. భాజపా అభ్యర్థి పర్వేశ్ సింగ్ చేతిలో పరాజయం పాలయ్యారు. ఆప్లోని కీలక నేతలు మనీశ్ సిసోదియా, సత్యేందర్ జైన్ ఓటమి చవిచూసిన సంగతి తెలిసిందే. కాల్కాజీ నియోజకవర్గం నుంచి అతిశీ మాత్రం గెలుపొందారు. ఈ క్రమంలోనే దిల్లీ ప్రజల తీర్పుపై స్పందించిన నయాబ్ సింగ్ సైనీ ఆప్ అధినేతపై విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు.

బెంగాల్లో అనుమానాస్పద రేడియో సంకేతాలు.. ఉగ్ర కుట్రకు సంకేతమా?

బెంగాల్లోని హామ్ రేడియో ఆపరేటర్లు అనుమానాస్పద సిగ్నళ్లను గుర్తించినట్లు ఆ సంస్థ పేర్కొంది.

కోల్కతా, ఫిబ్రవరి 9, (రిపబ్లిక్ న్యూస్): దేశంలో ఉగ్రదాడులకు కుట్ర జరుగుతున్నట్లు పశ్చిమ బెంగాల్ లోని అమెచ్యూర్ హామ్ రేడియో సంస్థ అనుమానం వ్యక్తం చేసింది. గత రెండు నెలలుగా (బంగ్లాదేశ్ యాసతో) ఉర్దూ, బెంగాలీ, అరబిక్ కోడ్ భాషల్లో అనుమానాస్పద రేడియో సిగ్నళ్లను తమ ఆపరేటర్లు గుర్తించినట్లు పేర్కొంది. కాగా బెంగాల్తో సరిహద్దులున్న బంగ్లాదేశ్లో ఉద్రిక్తతలు నెలకొనడం, పాక్ తో ఆ దేశ అధికారులు సన్నిహితంగా ఉండడం వంటి పరిస్థితుల నేపథ్యంలో ఇది ఆందోళనకర అంశమని అధికారులు పేర్కొన్నారు.

మళ్లీ ఇటువంటి వస్తే తమకు తెలియజేయాల్సిందిగా రేడియో ఆపరేటర్లకు సూచించారు. గతేడాది డిసెంబర్ లో హామ్ రేడియో ఆపరేటర్లు ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బసిర్ ట్, బొంగావ్, దక్షిణ 24 పరగణాస్లోని సుందర్బన్స్ ప్రాంతాల నుంచి.. ఉర్దూ, అరబిక్కు వాడి వివిధ కోడ్లలో మాట్లాడుకుంటున్నట్లు హామ్ రేడియో గుర్తించిందని సంస్థ అధికారులు పేర్కొన్నారు. మరికొన్ని సార్లు ఇతర భాషల్లోనూ సిగ్నల్స్ అందుతున్నాయన్నారు. అయితే, తాము తొలుత వీటిని పట్టించుకోలేదని అన్నారు. జనవరిలో జరిగిన గంగాసాగర్ మేళా సమయంలో వినియోగదారులు తమకు అనుమానాస్పద సంకేతాలు వినిపిస్తున్నాయని ఫిర్యాదు చేయడంతో వెంటనే అప్రమత్తమై కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖకు సమాచారం ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ కోడ్ భాషను డీకోడ్ చేయడానికి కోల్కతాలోని ఇంటర్నేషనల్ మానిటరింగ్ స్టేషన్ (రేడియో)కి సమాచారం పంపినట్లు బీఎస్ఎఫ్ అధికారి పేర్కొన్నారు. స్మగ్లర్లు, తీవ్రవాద గ్రూపులు చర్చల కోసం ఇటువంటి సంకేతాలను వినియోగించుకుంటారన్నారు. వీటిని ట్రాక్ చేయడం కష్టమయినప్పటికీ డీకోడ్ చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. 2002-03లో కూడా ఇదే విధంగా వచ్చిన అనుమానాస్పద సంకేతాలను ట్రాక్ చేసి.. దక్షిణ 24 పరగణాల జిల్లాలోని గంగాసాగర్ ప్రాంతం నుంచి అక్రమ రేడియో స్టేషన్లను నిర్వహిస్తున్న ఆరుగురు తీవ్రవాదులను అదుపులోకి తీసుకున్నామన్నారు. 2017లో బసిర్హాట్లో మత ఘర్షణలు జరగడానికి ముందు హామ్ రేడియో వినియోగదారులు తమకు అనుమానాస్పద సంకేతాలను వినిపిస్తున్నాయని తెలిపినట్లు పేర్కొన్నారు. హామ్ రేడియో దేశ భద్రత విషయంలో అనేకసార్లు కీలక పాత్ర పోషించిందని అన్నారు.

దక్షిణాదిని వణికిస్తున్న 'ధార్ గ్యాంగ్' అరెస్ట్.. భారీగా నగదు, బంగారం స్వాధీనం

దేశంలో మోస్ట్ వాంటెడ్గా ఉన్న మధ్యప్రదేశ్కు చెందిన 'ధార్ గ్యాంగ్ను అనంతపురం పోలీసులు పట్టుకున్నారు.

అనంతపురం, ఫిబ్రవరి 9, (రిపబ్లిక్ న్యూస్): దేశంలో మోస్ట్ వాంటెడ్గా ఉన్న మధ్యప్రదేశ్కు చెందిన 'ధార్ గ్యాంగ్ను అనంతపురం పోలీసులు పట్టుకున్నారు. 18 రోజుల క్రింత అనంతపురం శ్రీనగర్ కాలనీలోని ఓ ఇంట్లో భారీ చోరీ జరిగింది.

ఈ చోరీ చేసింది ధార్ గ్యాంగ్గా పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ జగదీశ్ ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. మధ్యప్రదేశ్లోని మారుమూల గ్రామాల్లో ఈ ముఠా కోసం జల్లెడపట్టి టెక్నాలజీ సాయంతో నిందితులను పట్టుకున్నారు. ఈ గ్యాంగ్లోని ముగ్గురు మాత్రమే పోలీసులకు చిక్కారు. వీరి వద్ద నుంచి రూ.90లక్షల విలువ చేసే బంగారం, వజ్రాల ఆభరణాలతో పాటు రూ.19.35 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో గ్యాంగ్ లీడర్ నారూ పచావార్ కూడా ఉన్నారు. వీరిపై ఆంధ్రా, తెలంగాణ, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో కేసులు ఉన్నట్టు గుర్తించారు. దక్షిణ భారత దేశంలోనే ఈ గ్యాంగ్పై 32కు పైగా కేసులు ఉన్నట్టు జిల్లా ఎస్పీ జగదీశ్ తెలిపారు. తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకొని పగలు రెక్కీ చేసి రాత్రి పూట ఈ ముఠా చోరీలకు పాల్పడుతుందని జిల్లా ఎస్పీ వెల్లడించారు. చోరీ తర్వాత ఎవరికీ అనుమానం రాకుండా బైక్ పై వీరు సంచరిస్తుంటారని వివరించారు. నాలుగు రాష్ట్రాల్లో పోలీసులు వీరికోసం గాలిస్తున్నట్టు చెప్పారు.

'దిల్లీ మోడల్'కు చుక్కెదురు.. పంజాబ్లో వ్యూహం మార్చాల్సిందేనా?

దిల్లీలో ఆప్ ఓటమితో పంజాబ్లో అభివృద్ధి విధానాన్ని మార్చుకోక తప్పని పరిస్థితి ఏర్పడిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

చండీగఢ్, ఫిబ్రవరి 9, (రిపబ్లిక్ న్యూస్): అనతి కాలంలోనే జాతీయ పార్టీ స్థాయి హోదాను పొందిన ఆమ్లుద్మీ పార్టీకి తాజా దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో చుక్కెదురైంది. అనేక రాష్ట్రాల్లో 'ఢిల్లీ మోడలను ప్రచారం చేసుకున్న ఆ పార్టీకి ఇప్పుడది తిరస్కరణకు గురికావడం పునరాలోచనలో పడేసింది. ఈ నేపథ్యంలో పంజాబ్లో మాత్రమే అధికారంలో ఉన్న ఆప్నకు తన విధానం మార్చుకోక తప్పని పరిస్థితి ఏర్పడిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

చీపురు పార్టీ పనితీరును మెరుగుపరచుకోవాలంటే పంజాబ్లో నిర్దిష్ట అభివృద్ధి మోడల్ పై దృష్టి సారించాల్సిందేనని సూచిస్తున్నారు. "ఆప్ నేతలు చెప్పిన 'దిల్లీ మోడల్ను దేశ రాజధాని ప్రజలు తిరస్కరించారు. పంజాబ్లోనూ అదే మోడల్ అమలవుతోంది. దిల్లీ ప్రజలే దీనికి మద్దతు ఇవ్వకుంటే.. పంజాబ్లో ఎలా మద్దతు లభిస్తుంది?" అని పంజాబ్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ షాహీద్ భగత్ పేర్కొన్నారు. ఢిల్లీలో ఆప్ అనుసరించిన విధానానికి ఏ ఫలితం వచ్చిందో.. అదే మోడల్ను అమలు చేస్తున్న పంజాబ్కు అదే పరిస్థితి ఎదురౌతుందని ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెవలప్మెంట్ అండ్ కమ్యూనికేషన్ చైర్మన్ ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పంజాబ్ కోసం నిర్దిష్ట ప్రణాళిక అమలు చేయాల్సి ఉంటుందని, పంజాబ్లో దిల్లీ మోడల్ పనిచేయదనే పాఠాన్ని వాళ్లు నేర్చుకోవాల్సి ఉంటుందన్నారు. దాదాపు దశాబ్దంపాటు దిల్లీని పాలించిన ఆన్ఆద్మీ పార్టీ.. పొరుగు రాష్ట్రాలపై ప్రభావాన్ని చూపించేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో పంజాబ్లో ఉచిత కరెంటు, మహిళలకు నెలకు రూ. వెయ్యి, విద్యతోపాటు మెరుగైన ఆరోగ్య సదుపాయాలతో ఢిల్లీ తరహాలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చింది.

2022లో పంజాబ్లో 117 స్థానాలకు గాను 92 చోట్ల విజయం సాధించి అధికారం చేపట్టింది. 2024లో లోక్సభ ఎన్నికల్లో మాత్రం 13స్థానాలకు గాను కేవలం మూడు స్థానాల్లోనే విజయం సాధించగలిగింది. ఇక దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పంజాబ్ సీఎం భగవంత్ మాన్ సహా మంత్రులు, ఆప్ అగ్రనేతలు విస్తృత ప్రచారం చేశారు. పంజాబ్లో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పినప్పటికీ.. దిల్లీ ఫలితాలు మాత్రం పార్టీ ఆశించిన మేర రాలేదు. దీంతో రానున్న రోజుల్లో పంజాబ్లో ఆప్నకు సవాళ్లు ఎదురుకావడమమే కాకుండా 2027 అసెంబ్లీ ఎన్నికల ముందు విపక్షాలకు ఒక మంచి అవకాశంగా మారిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇదే సమయంలో నేతలు ప్రలోభాలకు గురికాకుండా చూసుకోవడం, పార్టీని ఏమేరకు పటిష్టంగా ఉంచుతుందనే విషయంపైనే ఆప్ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్పెషల్

చరిత్రలో నేటి ప్రత్యేకత

- **1936:** నటుడు, రూపశిల్పి, లలిత కళా సమితిలో స్థాపక సభ్యుడు, రంగస్థల అధ్యాపకుడైన అడబాల జననం (మ.2013). (చిత్రంలో)
- **1939:** ఛాయాచిత్రకారుడు బండి రాజన్ బాబు జననం (మ.2011).
- **1954:** ఒక మిలియనీర్, వ్యాపారవేత్త, ప్రేరణాత్మక ఉపన్యాసకుడు, పరోపకారి క్రిస్ గార్డనర్ జననం.
- **1968:** భారతీయ సినిమా నటుడు రాహుల్ రాయ్ జననం.
- **1969:** బోయింగ్-747 విమానాన్ని మొదటిసారి పరీక్షించారు.
- **1976:** తెలుగు సినిమా నటుడు సుమంత్ జననం.
- **1996:** సంగీతజ్ఞుడు, వైణికుడు చిట్టిబాబు మరణం (జ.1936).
- **2008:** సంఘ సేవకుడు మురళీధర్ దేవదాస్ ఆమ్టే (బాబా ఆమ్టే) మరణం (జ.1914).

అడబాల

బండి రాజన్ బాబు

క్రిస్ గార్డనర్

రాహుల్ రాయ్


బోయింగ్-747


సుమంత్

చిట్టిబాబు


మురళీధర్ దేవదాస్ ఆమ్టే

అన్నింటిలోనూ అదే.. జానర్ ఎప్పుడు మారుస్తారు? :సిద్ధు జొన్నలగడ్డ ఏమన్నారంటే

సిద్ధు జొన్నలగడ్డ నటించిన 'కృష్ణ అండ్ హిజ్ లీల' ఈసారి థియేటర్లలో సందడి చేయనుంది. ఈ నెల 14న సినిమా రానున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ఈవెంట్లో టీమ్ సందడి చేసింది.

2020లో నేరుగా ఓటీటీలో విడుదలై ప్రేక్షకులను అలరించిన 'కృష్ణ అండ్ హిజ్ లీల' సినిమా ఈ నెల 14న థియేటర్లలో విడుదల కాబోతోంది. ఈసారి 'ఇట్స్ కాంప్లికేటెడ్' పేరుతో సందడి చేయనుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ఈవెంట్ లో ఆ సినిమా హీరో సిద్ధు జొన్నలగడ్డ), హీరోయిన్లు సీరత్ కపూర్, శ్రద్ధా శ్రీనాథ్, దర్శకుడు రవికాంత్ పేరేపు, ప్రెజెంటర్ రానా దగ్గుబాటి సందడి చేశారు. మీడియాతో ముచ్చటించారు. ఈ క్రమంలోనే.. 'మీరు నటించిన 'గుంటూరు టాకీస్' సినిమా నుంచి అన్నింటిలోనూ హీరోయిన్లతో మీకు పంచాయితీ ఉంటుంది (నవ్వుతూ). జానర్ ఎప్పుడు మారుస్తారు?' అని అడగ్గా సిద్ధు స్పందించారు. ఏ వయసులో పంచాయితీలు ఆ వయసులో ఉంటాయని, ఇప్పుడిప్పుడే ఫిలాసఫీ గురించి ఆలోచిస్తున్నానంటూ నవ్వులు పూయించారు. "కొత్త హీరోల సినిమాలు చూసేందుకు ప్రేక్షకులు థియేటర్లకు రారు అని మీరు ఓ సందర్భంలో చెప్పారు. ఇప్పుడు మీకు క్రేజ్ ఉందని ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారా?" అనే ప్రశ్నకు సిద్ధు బదులిస్తూ.. కొవిడ్ కారణంగానే అప్పుడు థియేటర్లలో విడుదల చేయలేదన్నారు. "ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకం. ఈ మూవీ జర్నీలో నటుడిగా ఎన్నో విషయాలు నేర్చుకున్నా. థియేటర్లలో విడుదల చేయలేకపోయమన్న బాధ నాకు, రవికాంత్కు ఎప్పుడూ ఉండేది. ఈ మూవీ రీ రిలీజ్ కోరుతూ అభిమానులు కొందరు రవికాంత్కు సోషల్ మీడియాలో మెసేజ్ చేసేవారు. వాటిని చూశాక.. నాకూ ఈ సినిమాని వెండితెరపైకి తీసుకొస్తే బాగుంటుందనిపించింది. రానాకు చెబితే తక్కువ సమయంలోనే రిలీజ్ ప్లాన్ చేశారు" అని పేర్కొన్నారు. రానా మాట్లాడుతూ.. "వీరిద్దరితో (సిద్ధు, రవికాంత్) తో మరో సినిమా చేయాలని ఏడాదిగా ప్రయత్నిస్తున్నా. 'కృష్ణ అండ్ హిజ్ లీల' మూవీ థియేటర్లలో రిలీజ్ చేస్తేగానీ కొత్త చిత్రం చేయనన్నారు. నాకు మరో ఆప్షన్ లేక ఇక్కడున్నా" అని అనడంతో నవ్వులు విరబూశాయి.

సునీలు వంట చేసి పెట్టిన పాకిస్థానీయులు

'పుష్ప 2 ది రూల్ థాంక్స్ మీట్'లో నటుడు సునీల్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. పాకిస్థానీయులు తనకు వంట చేసి పెట్టారని అన్నారు.

'పుష్ప' చిత్రం తర్వాత తనకెంతో గుర్తింపు వచ్చిందన్నారు నటుడు సునీల్. పాకిస్థానీయులు కూడా తనని అభిమానిస్తున్నారని 'పుష్ప 2 థాంక్స్ మీట్'లో ఆయన తెలిపారు. ఈ మేరకు ఇటీవల స్పెయిన్లో తనకు ఎదురైన ఒక సంఘటనను గుర్తు చేసుకున్నారు. "పుష్ప వైబ్రేషన్స్ కొనసాగుతూనే ఉంటాయని పార్ట్ 1 సమయంలోనే చెప్పా. అదే నిజమైంది. షూట్ కోసం ఇటీవల స్పెయిన్ వెళ్లా. రాత్రి 10 గంటలకు అక్కడ రెస్టరంట్లు మూసి వేస్తారు. 9.45 గంటల సమయంలో ఒక పెట్రోల్ బంక్కు వెళ్లి.. స్నాక్స్ కోసం అక్కడే ఉన్న స్టోర్లో అడిగా. ఫుడ్ లేకపోయినా ఆరోజు ఏదో ఒక రకంగా సర్దుకుపోదామనుకున్నా. అది క్లోజ్ అయిందని అక్కడే ఉన్న లేడీ చెప్పింది. ఆ తర్వాత దగ్గర్లో రెస్టరెంట్లు ఏమైనా ఉన్నాయా అని సెర్చ్ చేశాం. 'కబాబ్ పాయింట్' అనే ఒక చిన్న హోటల్ కనిపించింది. ఇండియన్ ఫుడ్ ఉండొచ్చని అక్కడి వెళ్లాం. అప్పటికే అర్ధరాత్రి రెండున్నర అయింది. మేము కారు దిగగానే ఒక వ్యక్తి నన్నే తదేకంగా చూస్తూ ఉన్నాడు. వెంటనే తన ఫోన్లో 'పుష్ప' ఇంటర్వెల్ సీన్ చూపించి.. ఇది నువ్వే కదా అన్నా అని అడిగాడు. ఆ తర్వాత తెలిసింది అది పాకిస్థానీయుల రెస్టరంట్ అని. నాతోపాటు డైరెక్షన్ డిపార్ట్మెంట్ లో ఉన్న సభ్యులందరికీ వారు వంట చేసి పెట్టారు. ఆ వ్యక్తి కుటుంబ సభ్యులతో వీడియో కాల్ మాట్లాడా. మా సినిమా ఎంతోమందికి చేరిందనడానికి ఇదొక ఉదాహరణ. ఎక్కడికి వెళ్లినా నన్ను చూస్తే అందరికీ పుష్ప గుర్తుకు వస్తుంది. హైదరాబాద్కు వచ్చిన కొత్తలో సినిమాల్లో విలన్గా చేయాలని దిల్సుఖ్ నగర్లో ఫొటోలు దిగి ఎంతోమందిని కలిశా. కమెడియన్గా గుర్తింపు వచ్చిన నన్ను విలన్ గా తీసుకోవడానికి ఎంతో ధైర్యం కావాలి. ఒక వ్యక్తి బతికి ఉండగానే పునర్జన్మ ఇవ్వడం కష్టం. అది ఎవరి వల్లా కాదు. ఇప్పుడు తమిళం, కన్నడ, మలయాళంలో మంచి పాత్రలు ఇస్తున్నారు. నువ్వు ఇచ్చిన పునర్జన్మ వాళ్లు కూడా కంటిన్యూ చేస్తున్నారు. థాంక్స్. షూట్ ఫస్టే నాకెంతో కంగారుగా అనిపించింది. భాష విషయంలో అల్లు అర్జున్ నాకెంతో సాయం చేశారు. (అల్లు అర్జున్ వర్క్ ను ఉద్దేశించి) ఆ భగవంతుడే వచ్చి ఇక కష్టపడొద్దు అని చెప్పేంత కష్టపడతారు. మనం శ్రమిస్తే విజయం దానంతట అదే వరిస్తుంది. మీరు ఆ కష్టాన్ని నమ్ముకున్నారు. మీ కష్టానికి ఆ దేవుడు ఎప్పుడూ న్యాయం చేయాలని కోరుకుంటున్నా. నేనేక లోకల్ ప్రొడక్ట్.. దానికి ఒక ముద్ర వేసి ఎక్స్పోర్ట్ క్వాలిటీ ప్రొడక్ట్ చేశారు" అని చెప్పారు.

రిపబ్లిక్ సినిమా CINEMA

మీకెప్పటికీ నా హృదయంలో ప్రత్యేకస్థానం:రష్మిక పోస్ట్

అల్లు అర్జున్ - రష్మిక జంటగా నటించిన చిత్రం 'పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకుడు. ఈ సినిమా థాంక్స్ మీట్ లో పాల్గొనకపోవడంపై రష్మిక స్పందించారు. ఇన్స్టా వేదికగా పోస్ట్ పెట్టారు.

'పుష్ప 2 ది రూల్ చిత్రబృందాన్ని ఉద్దేశించి ఆసక్తికర పోస్ట్ పెట్టారు నటి రష్మిక. చిత్ర బృందానికి ధన్యవాదాలు చెప్పారు. శనివారం సాయంత్రం జరిగిన 'థాంక్యూ మీట్' లో విధంగా పాల్గొనకపోవడంతోనే తాను ఈ సోషల్మీడియా వేదికగా చిత్రబృందానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. "నిన్న జరిగిన పుష్ప 2 థాంక్యూ మీట్లో నేను కొన్ని పాల్గొనలేకపోయా. కాకపోతే నేడు సుకుమార్ విషయాలు చెప్పాలనుకుంటున్నా. సర్, అల్లు అర్జున్, మైత్రి మూవీ మేకర్స్ సంస్థకు థాంక్యూ. మీరెంతో శ్రమించి మాకు ఇలాంటి మాస్టర్పీస్ అందించినందుకు ఒక ప్రేక్షకురాలిగా ధన్యవాదాలు. అలాగే, శ్రీవల్లిగా చెప్పాలంటే మీకు ఎప్పటికీ నా హృదయంలో ప్రత్యేక స్థానం ఉంటుంది. ఈ సినిమాని తెరకెక్కించడంలో అన్ని విభాగాలు అద్భుతంగా వర్క్ చేశాయి. ఈ ప్రయాణంలో నన్ను భాగం చేసినందుకు, నాకు ఎప్పటికీ గుర్తుండిపోయే ప్రత్యేకమైన రోల్ ఇచ్చినందుకు థాంక్యూ" అని ఆమె పేర్కొన్నారు. అల్లు అర్జున్ - సుకుమార్ కలయికలో 'పుష్ప: ది రైజ్'కు కొనసాగింపుగా రూపొందిన పాన్ ఇండియా చిత్రమే 'పుష్ప: 2 ది రూల్. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. రష్మిక కథానాయిక. ఈ సినిమా గత డిసెంబరులో విడుదలై భారీ విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలోనే చిత్ర బృందం శనివారం రాత్రి హైదరాబాద్లో థ్యాంక్స్ మీట్ను ఏర్పాటు చేసింది. "ఈ సినిమా పోస్టర్పై నా బొమ్మ చూసుకున్న ప్రతిసారీ ఎంత అదృష్టమో అనిపిస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ వల్లే ఈ చిత్రం సాధ్యమైంది. దర్శకుడు సుకుమార్ ఓ విజయంలోని క్రెడిట్ను తాను తీసుకోకుండా అందరికీ పంచేస్తుంటాడు. కానీ, నిజంగా ఈ విజయంలోని పూర్తి క్రెడిట్ తనకే సొంతం" అని చెప్పారు. మైత్రీ సీఈవో చెర్రీ సలహాతోనే 'పుష్ప'ను రెండు భాగాలుగా చేశాం అని సుకుమార్ అన్నారు.

రిపబ్లిక్ స్పోర్ట్స్ SPORTS

రచిన్‌కు గాయం..

గడాఫీ స్టేడియం ఆధునికీకరణపై కొత్త చర్చ!

గడాఫీ స్టేడియంలో ఏర్పాట్లపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. ఐసీసీ ఇచ్చిన గడువులోగా పనులను పూర్తి చేయాలనే ఉద్దేశంతో నాసిరకంగా ముగించినట్లు వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

న్యూజిలాండ్ యువ బ్యాటర్ రచిన్ రవీంద్రకు గాయమైన సంగతి తెలిసిందే. పాకిస్థాన్లో జరిగిన మ్యాచ్లో బంతి నేరుగా రచిన్ నుదుటికి తాకింది. బౌండరీ లైన్ వద్ద క్యాచ్ కోసం ప్రయత్నించిన అతడు బంతి గమనాన్ని సరిగ్గా అంచనా వేయలేకపోయాడు. ఫ్లడ్లైట్ల వెలుతురే దానికి కారణంగా తెలుస్తోంది. ఈ మ్యాచ్ లాహోర్లోని గడాఫీ స్టేడియంలో జరిగింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఆధునికీకరించి రెండు రోజుల కిందటే ఈ మైదానాన్ని పునఃప్రారంభించారు. ఇంతలోనే ఈ ఘటన చోటు చేసుకోవడంతో ఐసీసీ, పాకిస్థాన్ క్రికెట్ బోర్డులపై సోషల్ మీడియా వేదికగా తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. నాసిరకమైన ఫ్లడ్లైట్లను వాడటంతోనే ఇలా జరిగిందని ఆరోపణలు రావడం గమనార్హం. దీంతో ఓ యువ క్రికెటర్ ఐసీసీ ట్రోఫీలో ఆడే అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఇప్పుడు ఐసీసీ కూడా దీనిపై దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. మిగతా స్టేడియాల్లో ఏర్పాట్లపైనా జాగ్రత్తలు తీసుకోవాలనే సూచనలు వస్తున్నాయి. "అసలు ఎలా ఐసీసీ ఆమోదం తెలిపిందో అర్థం కావడం లేదు. పాకిస్థాన్ మైదానాల్లో అంతర్జాతీయ మ్యాచ్లకు ఎందుకు అనుమతిస్తున్నారు? ఆటగాళ్ల భద్రతకు ఐసీసీ కట్టుబడి ఉండాలి. పాకిస్థాన్ సరైన సదుపాయాలను కల్పించలేకపోతే ఛాంపియన్స్ ట్రోఫీని దుబాయ్కు మార్చేయండి. రచిన్ త్వరగా కోలుకోవాలని ఆశిద్దాం" అని ఓ అభిమాని పోస్టు పెట్టాడు. "పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఇప్పటికైనా మైదానంలోని లైట్ల పరిస్థితిని మెరుగుపర్చాలి. చెత్త లైటింగ్ కారణంగానే రచిన్ సరిగ్గా అంచనా వేయలేకపోయాడు. దీంతో కంటికి దగ్గరగా నుదుటిపై బంతి బలంగా తాకింది. ఐసీసీ నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలనే తొందరలో నాసిరకంగా చేసినట్లు అనిపిస్తోంది" అని మరొకరు కామెంట్ చేశారు. "పాకిస్థాన్ జట్టులోని ప్లేయర్ల కంటే రచిన్ చాలా మంచి ఫీల్డర్. అలాంటి క్రికెటర్ కూడా బంతిని అంచనా వేయలేకపోయాడు. దానికి కారణం ముమ్మాటికీ లైటింగ్ వ్యవస్థే. గడాఫీ స్టేడియంలో నాసిరకమైన ఫ్లడ్లైట్లను ఏర్పాటు చేసినట్లుంది" అని ఓ అభిమాని తీవ్ర స్థాయిలో విమర్శించాడు.

ఇంటి చిట్కాలు

కాకరకాయ చేదుగా ఉంటుందని తినట్లేదా, ఇంట్లోని కొన్ని పదార్థాలు కలిపి వండితే చేదు తగ్గి రుచి పెరుగుతుంది

కాకరకాయ.. ఈ కూరగాయ ఎంతో ఆరోగ్యకరమైనప్పటికీ ఎక్కువగా చేదుగా ఉండడం వల్ల ఎక్కువగా ఇష్టపడరు. కానీ, ఇందులో చేదుతనాన్ని కూడా ఈజీగా తగ్గించుకోవచ్చు. అదెలానో తెలుసుకోండి.

కాకరకాయ చేదు ఉంటుందందని చాలా మంది తినరు. కానీ, ఈ చేదు కూరగాయతో బోలెడు లాభాలు ఉంటాయి. వీటిని తినడం వల్ల షుగర్ ఉన్న వారి దగ్గర్నుంచీ చాలా సమస్యలకి చెక్ పెట్టొచ్చు. అందుకే, కాకరకాయని వారానికి ఓ సారైనా తినాలి. అయితే, కాకరకాయలో చేదుని తగ్గించేందుకు చాలా మంది వాటిని కట్ చేసి ఆరబెడుతుంటారు. దీని వల్ల చేదు తగ్గుతుంది. అయితే, అందరికీ అలా వీలవ్వదు. ఇష్టముండదు. అలాంటప్పుడు చేదుని ఎలా తగ్గించాలి.. ఏయే టిప్స్ ఫాలో అయితే, చేదు తగ్గుతుంది. కూర రుచి పెరుగుతుంది.

పీల్ చేయడం

అదే విధంగా, కాకరకాయని పీల్ చేయండి. అప్పుడు కాకరకాయలోని చేదు తగ్గుతుంది. కారణం కాకరకాయలోని పై చర్మమే ఎక్కువగా చేదు ఉంటుంది. దీనికోసం పీలర్ వాడొచ్చు. పీల్ చేయడం వల్ల కూడా కకాకరకాయలోని చేదు తగ్గుతుంది. అదే విధంగా, లోపలి గుజ్జు, గింజల్ని తీసేయండి.

పెరుగు

కాకరకాయల్ని చిన్న ముక్కలుగా కట్ చేసి వాటిని కొద్దిగా సేపు ఉప్పు కలిపిన మజ్జిగలో ఉంచండి. దీని వల్ల చేదు తగ్గుతుంది. కూర చక్కగా టేస్టీగా ఉంటుంది. కూర వండేటప్పుడు పెరుగు కలపడం వల్ల కూర రుచిగా ఉంటుంది.

కొబ్బరినీటిలో

అదే విధంగా, కొబ్బరినీటిని వాడడం వల్ల కూడా చేదు గుణం తగ్గుతుంది. ఇందుకోసం కొబ్బరినీటిలో 10 నుంచి 15 నిమిషాల పాటు కాకరకాయ ముక్కల్ని కొబ్బరినీటిలో ఉంచాలి. దీని వల్ల కూడా చేదు తగ్గుతుంది. తర్వాత కూర వండుకోవచ్చు.

ఉప్పు చల్లడం

అదే విధంగా కాకరకాయల్ని చిన్న ముక్కలుగా కట్ చేసి వాటిని శుభ్రంగా కడగాలి. తర్వాత వాటిపై కొద్దిగా ఉప్పు చల్లాలి. తర్వాత 10 నుంచి 15 నిమిషాలు ఉంచితే చేదు తగ్గుతుంది. దీనిని రాత్రుళ్లు కూడా ఫాలో అవ్వొచ్చు. దీని వల్ల ఉప్పులోని గుణం చేదుని తగ్గిస్తుంది.

ఉప్పు నీటిలో ఉడికించడం

కాకర కాయని చిన్నగా కట్ చేసి వీటిని చక్కగా క్లీన్ చేసి ఉప్పు నీటిలో ఉడికించండి. ఇలా చేస్తే కాకరకాయలోని చేదు తగ్గుతుంది. ఎండబెట్టాల్సిన అవసరం కూడా లేదు. అయితే, ఉప్పు మరీ ఎక్కువగా వేయకూడదు. కాసింత వేస్తే సరిపోతుంది. మళ్లీ వండుకున్నప్పుడు రుచి చూసి మాత్రమే ఉప్పు కలపాలని గుర్తుంచుకోండి. లేదంటే కూరలో ఉప్పు ఎక్కువయ్యే అవకాశం ఉంది.

నిమ్మరసం

అదే విధంగా, మనం కాకరకాయని వండేటప్పుడు కొద్దిగా పులుపుగా ఉండే నిమ్మరసం, వెనిగర్ వంటివి వేయండి. దీని వల్ల చేదు బ్యాలెన్స్ అవుతుంది. రుచి కూడా పెరుగుతుంది. ఇప్పుడు చెప్పేవన్నీ కూడా ఇంట్లో లభించే పదార్థాలే కాబట్టి, హ్యాపీగా వీటిని వాడి చేదులేని కాకరకాయ కూరని ఎంజాయ్ చేయొచ్చు.